
# దేశాంతరము




"ప్రశాంత"

ప్రయాణం వేళ వచ్చినప్పటి నుంచి దుఃఖపడుతున్నది లక్ష్మి బాధగయి దుఃఖాన్ని ఎలాగో నిగ్రహించాలని ప్రయత్నించినా విదిలించుకొని వెళ్ళిపోయింది లక్ష్మి తనతో ఆస్తిని అదృష్టాన్ని కాదు ప్రథమకోపం పట్టుదలా కూడా వెంటతెచ్చింది. అలవాటు పడాలని ఎంత ప్రయత్నించినా లాభంలేకుండా ఉన్నది.

ఆకాశంలో చీకటి పెరుగుతున్నకొద్దీ లోకంలో కాంతి పెరుగుతున్నది. పిల్ల చీరమీద తెల్ల మల్లెలా అక్కడక్కడా నీలాకాశంలో తెల్ల మబ్బులు వెలుగుతున్నాయి. బెంగుళూరు నుంచి ప్రత్యేకంగా చీరకొని తెచ్చి శ్రీమతికి చూపించి మురిపించి కౌగిట్లో కరిగించెయ్యాలని. కాని మిగిలింది ఒంటరితనం.

పనిమనిషి లేనుగాబోలు తనే కాఫీ తెచ్చి టేబులుమీద పెట్టింది. మాట్లాడకుండా అందుకొన్నా. గ్లాసు తీసుకెళ్ళూ, బాస్సుగారు రమ్మంటున్నారు. 'రా'వాన్నా 'మంతగవాళ్ళు మూల కూర్చుంటే పది మంది ఏమనుకొంటారు,' అయిష్టంగా కోపంగా అంది.

'ఎవరేం అనుకొంటే ఎవరికేం బాధ?'

'అన్నీ తెలిసినవాళ్ళు కాబట్టే ఇలాంటి పనులు చేస్తారు.' తనలో అనుకొంటున్నట్టు పైకే 'అంత పిచ్చిదాన్ని గాబట్టే తెల్లనివన్నీ పూలు, గట్టివన్నీ రాళ్ళు అని మోసపోయా'

'ఏమిటి నువ్వనేది?'

'.... .... .... .... .... ....'

'విషయం ఏమిటో చెప్పకుండా ఏమిటా ఎత్తిపొడుపులు–డొంకతిరుగుడు మాటలు?'

'అవునులేండి. ఇలా ఒంటరిగా కూర్చుంటే ఏ కోదన్వితలాంటి పాత స్నేహితురాల్నో తలచుకొంటూ మురిసిపోవచ్చు' కోదన్విత పేరు లక్ష్మికెలా తెలిసింది.

'చేసిన పాపం చెడిన గుమ్మడికాయలాంటి ఏదోనాడు బద్దలవకపోదు.'

'లక్ష్మీ'

'ఎందుకంత కంగారు? ఉన్నసంగతే చెప్పన్నది'

'ఏ సంగతి?'

'మన పెళ్ళి ముందు మీరొక పగలాడితో ముచ్చటేశా" ఆ సంగతి ....

"ఎవరు చెప్పారు నీకు?"

"మీరు డాదిపంకలో రాగన్ను ఉందాం తని" కోపంగానూ హేళనగానూ అని పాకెట్టులోంచి ఒక కాగితం మడత తీసి నా ఒళ్ళో విసిరి గబగబా క్రిందికి వెళ్ళిపోయింది లక్ష్మి.

డియర్ మూర్తీ,

నీ పాపానికి బలికాంగానిన్నాను కోదన్విత ఎక్కడికో వెళ్ళిపోయింది. ఆత్మహత్య చేసుకోడానికి. ఆమెను పెళ్ళాడతానని నమ్మించి వంచించి నీ కోరిక తృప్తికి ఎరగా వాడుకొని నువ్వు ఎటో వెళ్ళిపోతే, నీ పాపం ఆమెలో పంటగా మున్నందువలన గాబోలు భరించలేక ప్రపంచంనుండి శలవు తీసుకోడానికి వెళ్ళిపోయింది.

ఈనాడు ఎవరో అందమైంది అంతస్థు ఉన్నది భార్యగా దొరకగానే ఇంక సుఖం నీ పంచలో పడుకొంటుందనుకొంటున్నావేమో; నువ్వు చేసిన ఘోరంలాంటిదే నీ చెల్లెళ్ళకో ఇంకొకరికో జరిగితేగాని ఆ బాధ నీకు అర్థం కాదు. ఆమె ఆమెను నువ్వు చేసుకోబోతున్నావని విని ఎంతో ... తెలుసుకొన్నా. కాని యింత హేయంగా ... గుండెల్ని వంచిస్తూ బ్రతికే బ్రతుకు ... ఈ వ్యవహారం మన ముగ్గురికీ తప్ప ఇంకెవరికీ తెలియకపోవచ్చు. కాని ఆ దేవుడు ఏదో ఒక నాటికి నిన్ను శిక్షిస్తాడు. ఆత్మవంచనా పరవంచనా పరంపరలో బ్రతికే నీలాంటి వాళ్ళని ఆయన ఎంత తొందరగా శిక్షిస్తే యీ లోకం అంత తొందరగా సుఖపడుతుంది. పావనం అవుతుంది. చనిపోయిన ఆత్మశాంతికోసం నేను దేముణ్ని ప్రార్థించేది అదే. ఇంకెప్పుడూ నన్ను కలవడంగానీ కలవడంగానీ చెయ్యొద్దు.

—ప్రకాష్.

ఏదోనాడు నేనే చెప్తామనుకొన్న ఈ సంగతి తనకు కానుగా తెలిసిపోయింది. నేను నాగపూర్ క్యాంపులో

ఉన్నన్నాళ్ళూ నెల్లూరులో మేం ఉంటున్న ఇల్లు మార్పించింది లక్ష్మి. సామాను వర్షంలో కాగితం బయటపడి వుంటుంది. అందుకే నన్ను రమ్మని కూడా రాయకుండా పండగకి పుట్టింటికి వచ్చేసినట్టుంది అని తెలిసి నేను పరుగెత్తుకొచ్చా.

ఇలాంటి విషయాలు సగం సగం తెలిసిన ఏ ఆడది అయినా తెగ బాధపడి పోతుంది. అందులో లక్ష్మి మరీను. ఎలాగో సముదాయించి కూర్చోపెట్టి విషయమేమిటో చెప్పాలి. లక్ష్మిని పిలిచాను.

పెద్ద గొడవ చెయ్యకుండానే పైకి వచ్చేసింది మళ్ళీ.

• • •

దాదాపు ఏడెనిమిది సంవత్సరాల క్రితం. అవి నేను చదువు పూర్తి చేసి ఉద్యోగపర్వంలోకి అడుగుపెట్టబోతున్న రోజులు. ఏవో చిల్లర మల్లర ఉద్యోగాలు చేస్తున్నాగానీ స్థిరత్వం లేదు. నా అవస్థ చూసి హైదరాబాదు రమ్మన్నాడు ప్రకాశ్. ఉస్మానియాలో ఉద్యోగం ఇప్పిస్తానన్నాడు. అతనక్కడే పని చేస్తున్నాడు. మేం ఇద్దరం వాల్తేరులో రెండేళ్ళు గడిపాం కలిసి.

ప్రకాశ్ కాస్త హుందాగా అందరిల్లో ఆకర్షణీయంగా ఉంటాడు. అతను వాళ్ళతో చేసే స్నేహంలో ఒక టెక్నిక్ ఉంది. ఒకసారి పరిచయం అయితే ఇక అవతల వాళ్ళని దగ్గరకి లాక్కుంటాడు. కబుర్లు పెట్టి భాగ్యనగరం చేశా. అవి ఎండాకాలం రోజులు. కావలసినంత తీరిక. ఇక మా కాలక్షేపానికి కొదువా?

ఉస్మానియాలో ఉద్యోగ ప్రయత్నం నగరం తిరగడం .... ఇలా గడిచిపోతున్నాయి రోజులు. ఓ నాడు గోల్కొండ వెళుతుంటే చెప్పాడు తన మిత్రుడు వెంకట్రావు ఫామిలీతో వచ్చి అక్కడ కలుస్తాడని.

కొండమీద గతుకుల మిట్టలు దాటుతూ పాదుషా మహల్ చేరాం. దూరంగా కనిపిస్తున్న ఎత్తైన వేదిక చూపించి 'అక్కడే ఇందుమతి చంద్రమతి నృత్యం చేసేవాళ్ళు' పాదుషా అక్కడ కూర్చొని చూసేవాడు. ఆయన అంత దూరం నుంచి ఎందుకు అందాన్ని ఆస్వాదించేవాడో అర్థం కాలేదు నాకు. ఆశ్చర్యం వేసింది.

ఎవరో ఆగిపోయిన ఆ గజ్జెల సవ్వడి మళ్ళీ అయాచితంగా నాకు వినిపించినట్టయింది. గంధర్వలోకం నుండి దిగి వచ్చే అప్సరసల అందెల రవళి లోపల మ్రోగినట్లయింది.


# కార్రి పెయింట్ ఇండస్ట్రీస్

బేతంచెర్ల (P.O.) కర్నూలు జిల్లా

మాన్యుఫాక్చరర్స్ ఆఫ్ :

* సింథటిక్ ఎనామిల్
* హార్డు గ్లాస్ ఎనామిల్
* డిస్టెంపరు

మేలైన రకములకు కార్రి పెయింట్స్ నే వాడండి!

ఆంధ్రదేశంలో మా అధికారము పొందిన స్టాకిస్టులు :

* బొంబాయి కలర్ కంపెనీ, విజయవాడ.
* మామిడి శ్యామసుందరరావు అండ్ కో., విజయవాడ.
* కాజ భాస్కరరావు, తెనాలి.
* శ్రీ వెంకటేశ్వర పెయింట్ మర్చంట్స్, గుంటూరు.
* శ్రీ సాయి కలర్ కంపెనీ, గుడివాడ.
* శ్రీ వెంకట్రామ పెయింట్ అండ్ కలర్ స్టోర్స్, ఏలూరు.

....అలా ఎంతసేపు ఉన్నానో నాకే తెలీదు. 'అదో వెంకట్రావ్' అన్నారు ప్రకాశ్ నలుగురు ఆడవాళ్ళతో వస్తున్న ఒకతన్ని చూపించి.

ప్రథమ పరిచయాలు అయ్యాయి. వెంకట్రావు రామదాసు జైలు, గోల్కొండ కోట రహస్యాలు చెబుతుంటే మధ్య మధ్య శోభాన్విత అందరం నవ్వాం. ఇందాక నేను విన్న గజ్జెలు ఆమెవే. ఆమె రాకతో ఆ ప్రదేశం మళ్ళీ జీవంతో తొణికిసలాడింది ఆమెలోని అపూర్వత్వాన్ని తదేకంగా చూస్తుండిపోయా.

వెంకట్రావు సెక్రెటేరియట్‌లో సూపరింటెండెంటు హోదాలోవున్నాడు శోభాన్విత అతని పెదనాన్న కూతురు. కళకేం ఆమె వదిన అవుతుంది. విశాఖనుంచి కలవలకి స్నేహితురాళ్ళు మధుమతి మృణాళిని తీసికొని భాగ్యనగరం వచ్చింది.

ఆమె కాలి గజ్జెలకు ఆమె పెదవులకూ క్షణం విరామం లేదు. పాటకు ముందు రాగంలో ప్రతి మాటలో ఏదో చెబుతు, ఆ నడకలో పదిమందికి వేడుక తొణుకుతుంది. ఆ కళ్ళలో [illegible] లాలిత్యం వుంది. ఆ ముఖంలో పొంగి పొర్లే చిలిపిదనముంది. మంత్రనగరానికి వెళ్ళొచ్చిన కవి జిలిబిలిగా అల్లి వగిషీలు నేసిన పద్యపాదాలలోని రసరహస్యం వంటిది అది.

ఒకనాడు ఆ ప్రదేశాల్లో పాదుషా తన పరివారంతో వస్తూ చేసిన సందడి మళ్ళీ ఆ ప్రదేశాల్లో నిండింది మా నవ్వుల్లో ప్రకాశ్ పాటల్లో.

కిందకి దిగి వస్తున్నాం. కొంత దూరం వెళ్ళి అలసటగా కూర్చొని యిక రాను పొమ్మంది శోభాన్విత. వెంకట్రావు మృణాళినీ పందెం వేసుకొని దిగుతున్నారు. కళకి మధుమతికి పరిసరాలు వివరిస్తూ వెనక వస్తున్నాడు ప్రకాశ్.

'ఆ కుర్రవెధవ ఎవడో పైకి వస్తున్నప్పుడు ప్రాణాలు తీసి కోకాకోలా తాగించాడు గానీ ఇప్పుడు అయితే వాడికి



కత్తిరింపు చిత్రం "శోరాళి"

సంజ కేసరి శోభ నలినలి పొద్దున క్రోనూకు.

హరిదాసు పాత్రలో హరిణిబిక్షను వేసె

అయిదు రూపాయలు ఇచ్చి తాగుదును' అంది చెమట తుడుచుకుంటూ

'అవకాశాలు మనకి కావాలన్నప్పుడల్లా వస్తే జీవితంలో మ్యాజిక్ ఏముంది?'

'అంతే' పమిట అంచు [illegible] చేసి విసురుకొంటూ అంది శోభాన్విత. నేనేం వినకపోతే పక్కనున్న కొమ్మమీద పూలు కొయ్యబోయా కొమ్మ అందీ అందకుండా ఏడిపిస్తున్నది.

'కొన్ని అందుతున్నట్టే అగుపిస్తాయి కానీ అందవు'

'ఇంతవరకూ అందనివాటినే పట్టుకొంటూ వచ్చా'

'అయితే కొయ్యండి చూద్దాం' శోభాన్వితవంటి ఆడది సవాల్ చేస్తే నేనేమిటి ఏ పాదుషా అయినా వాటిని కొయ్యకుండా అక్కడనుంచి అడుగుకదుల్తాడా? ప్రకాశ్ వెనక వున్న రాయిని తోప నా వేపు తొయ్యటంతో పూలు కోశా. శోభను చూసి అంతా నవ్వారు. మళ్ళీ నడక సాగింది.

కొత్తనందు చూసుకొని వాటినిఇయ్య

[illegible] తలలో పెట్టు కొని [illegible] పెట్టి ముక్కు- [illegible] వెళ్ళింది, పెద్ద [illegible]కి పారిపోయింది కోక.

కొండదిగి 'తాజమహల్' భోజనాలు చేసి వాళ్ళను టాక్సీలో ఎక్కించి మేం చూసుచేరాం. గదికి వెళ్ళగా వేస్తిలమలోరా వృతమీద రాసిన తెందుగే యాలుచదివి వినిపించారు ప్రకాశ్. ఎప్పుడురాశావంటే తాజావేశం కలిగినప్పుడు' అన్నారు నేను మాట్లాడకుండా పడుకొన్నా.

* * *

నాలుగు రోజులనుంచీ ఆఫీసు పని ఎక్కువగా ఉంది ప్రకాశ్‌కి. అందుకే ఎటూ వెళ్ళలేదు. ఆ వేళరాత్రి ఎనిమిదింటికి భోజనంచేసి వస్తూండగా కోటలో శశికళ శోభాన్విత కనిపించారు. ప్రకాశ్ ఎక్కడ అంటే ఆఫీసు పనిమీద తిరుగుతున్నా రన్నా.

"నేను మీ ఇద్దరూ [illegible] పొద్దుకిరండి. వెయిట్ చేస్తుంటాం"

'ప్రకాశ్‌కి ఏ లేకబోతే'

'నేను రమ్మన్నానని చెప్పండి' అంది శోభాన్విత. 'ఆ ధైర్యమేమిటో నాకర్థం కాలేదు.

కానీఆమె మాటమీద తెల్లారిఅతనూ నాతోవచ్చారు. మేం అక్కడికి వెళ్ళేసరికి అంతాపేకాటలో మునిగిఉన్నారు ట్రాన్సిస్టరు మ్రోగుతుంటే పేకముక్కలు తిరుగుతున్నాయి వెంకట్రావు రాలేదు.

మమ్మల్ని చూడగానే స్త్రీముగ్గా చేతిలో ముక్కలు అవతల పడేసింది ఇక ఆడను. ఆదేం కుదరదని శోభాన్విత గోల చేస్తే ప్రకాశ్ ఆమెతో అందుకొన్నారు.

"నేనూ, శశికళా అలా వెళ్ళివచ్చాం. మేం తిరిగి వచ్చేసరికి అంతా భోజనాలకి సిద్ధం అవుతున్నారు. శశికళను చూడగానే 'వదినా నువ్వు వదిరూపాయలు నాకి అంది శోభాన్విత.

ప్రకాశ్ కొత్త కోపంగా చూసి 'ఇదా మీరుచేసిన పేకాట'

'ఆమె అంతా మొండిఘటం. ఆడుతుంటే వద్దని చెయ్యమన్నారు. ఆ కనాలంటే వాళ్ళని అడగండి' ప్రక్కవాళ్ళని చూపిస్తూ అన్నారు ప్రకాశ్.

'నేను ఊరుకోకుండా 'వమ్మా ఓడిపోరేమిటి' అన్నాను.

'అహాఁ మీరేం అంత ఎక్స్‌పర్టా'

'అదేంకాదుగానీ మొండివాళ్ళతో ఎలా ఆడాలో నాకుబాగా తెలుసు' శశికళ నవ్వు వారిసూ 'వదండీబాబూ దానికోసమూను దేముడే ఆగలేదు. మీరసలే నోరులేని వాళ్ళు ఎందుకు అన్యాయంగా ఓడిపోతారు' అంతా పకపకమన్నారు. శోభాన్విత కసిగా ఆపిల్‌ని కొరికింది

భోజనాలయాక ఆడవాళ్ళంతా [illegible] నాలుస్తున్నారుగానీ కోటమాత్రంఅక్కడా


మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

# సర్కార్ ఎంటర్‌ప్రైజెస్

హోల్‌సేల్ అండ్ రిటైల్ వైన్ మర్చంట్సు

కాంగ్రెసు ఆఫీసు రోడ్, విజయవాడ 2

మా వద్ద మేలురకమైన

బ్రాందీ, విస్కీ, జిన్, రమ్, బీర్ మొదలగు

మద్యపానీయములు సరసమైన ధరలకు లభించును.

ప్రొప్రయిటర్

కె. అప్పారావు

తినాలనిపించింది కాని 'మన్నెక్కే పెళ్ళి తినలేము' అంది.

'ఆమెని బ్రతిమాలుతున్నట్లు 'ఈ వడియా పళ్ళు ఏ జంతువయినా పచ్చివి తినే సిందంటే ఇంత అందమయిన అమ్మాయిని పెంచేశావని ఆంధ్రదేశం నీ మీద దావా వెయ్యగలదు.

'మన్యే పెద్ద జంతువు. ఇంక పచ్చివి తింటాయి'

'లేదత్తీ! ఈ దేశంలో కూపులోనే తినేసేగొడ్లు చాలతున్నాయి. మీ ఊళ్లోకి ఎవరూ రారు' అనగానే అందరి నవ్వులు ఆరపోయి వందుకొన్నాయి. ఇంతలో ప్రకాశ్ కూడా దూరంగా గట్టిమీద ఎగురుతున్న కొంగల్ని చూపిస్తూ 'అరుగో మీ ఫ్రెండ్స్ పిలుస్తున్నారు మిమ్మల్ని' అన్నారు'

'నేనేం కొంగలా సన్నగా లేను'

మధుమతి 'కవితం తెల్లగా వున్నావుగా' ఇంక ఈ కళకళనవ్వుకి అంతులేదు. మూతిముడుచుకొని కోకిల్వేత మా కాకిదికి కట్టుకోలేక మూడు బయలుదేరింది. మేమూ అనుసరించాం.

అడుక్కట్టలోంచి రకరకాల కోతులు చేస్తున్న అల్లరి హాస్యన్న పిల్లల కేరింతలు కొడుతున్నారు పెద్దవాళ్ళు పడుచువాళ్ళు ఎవరివందడి వాళ్ళు చేస్తున్నారు.

ప్రకాశ్ ఓ కోతివేపు బిస్కెట్టు వేస్తే దానికి తీవ్రవిసించింది గాబోలు విసిరి మావేపు కొట్టింది. కాని బటానీలు వేసినా అటువేపు ఏపీ చూడలేదు. ఇంకా వాదగ్గరకెళ్ళి లోపల వెయ్యడానికి ధైర్యం చాలలేదు. కోతనమ్మా ట్రై చెయ్యమంది ఎతిహాదుపుగా. కోతులమీద ప్రయోగాలెందుకులెండి' అనేశాను.

ఆమె అందించిన వేరుశనక్కాయలు అవన్నీ బుద్ధిగా తీసుకొన్నాయి. గర్వంగా మమ్మల్ని చూసి 'చూశారా! పెద్దతంలో కూడా ఎవరికెంత అభిమానం ఉందో వాటికి తెలుసు' అంది కోత.

ప్రకాశ్ నందుకోకుండా 'అవును వయ్యారుకభిమానం' అనగానే మేం గొల్లుమన్నాం. కోతవారు తిరిచేసింది—తినవక్కావ నవ్వలేక అవస్థ పడుతున్న మ్మావాళని జుగుమ్మపోడిచి 'పద' మంది నవ్వులుపువ్వులు పరుగులు కదిలాం.

కాని తాను 'ఎంతసేపయినా అక్కడే ఉండిపోవాలనిపిస్తున్నది గదండీ'

'అవును ఈకోతులా అంకేపొంటర్ డైవ్ చెయ్యలేవు' కోతయిక ఉండలేక కోపంగా 'కోతులకన్న ఇంకేం విశేషాలు లేవా మీకు మాట్లాడటానికి'

అప్పటికీ మధుమతి ఊరుకోకుండా 'ఆ తెల్లకోతి భలేఉంది మూర్తిగారూ! ఎక్కడనుండి తెప్పించారో'

'మా ఏరియా అమెండీ కాదులెండి' అన్నా అలా వెంట వెంటగా నవ్వకుండా అందరం ఏడుస్తుండగా కోత కసితో 'ఇంటికి వెళ్ళాక అన్నయ్యతో చెప్పమా! ఒక్కొక్కరిని అందర్నీ ఏడిపిస్తావా'

'మమ్మల్నీ ఇంటిదగ్గర దేవేం'? అని మాతో మాకోతుంటే ఇంట్లో ఇంకెవరితోయా అవసరం లేదనుకొండి

'వదహారణాల విజయవాడ వేషమే అంటారు' పనితా వాణి గొల్లుమంది

మాటల్లో సింహం దగ్గరికి వచ్చాం. ప్రకాశ్ మృగసింహంవేపు రాక విసిరాడు. గాని అది అపసింహమన్న, వలిసి కూడా లేదు. చిన్నరాయి వేశాం లేవడానికి. లాభంలేకపోయింది కోత మా యిద్దర్నీ ఎగతాళి చెయ్యటం చూసి. ఎవరన్నా దాన్ని కొట్టి లేపే వరకు రూపాయలిస్తానన్నా.

'ఓడిపోయిన వాళ్ళతో వాదం వేసే అలవాటు లేదు' మధుమతి మాటకి అంతా నవ్వాం. కోత నవ్వలేక 'అలా వ్యంగాభిమానంతో ఉండండే' అని చిన్నగా మనసులో మనసే తిప్పుకుంటే ఎలా!' అంది ప్రకాశ్ చెవిలో చిన్నగా ఊదాలనుమాట అందరికి వినిపించినా దానికి చెప్పే అవకాశం దొరకలేదు ఎందుకంటే అరుపు అయింది అప్పటికే.

మేం బయటికివచ్చేసరికి వెంకట్రావు మాకోసం రెడీగా ఉన్నాడు. పిక్నిక్కి వెళ్లామనుకున్నారు నవ్వులు కేరింతలతో అలిసిపోయిన కోత పాడింది. ప్రకాశ్ ఓటింగ్ పెట్టాడు. ఓటుకి పదిరూపాయలు. పాటపెట్టాడు మేమే గెలిచాం.

'ఇంచాం అన్యాయం' వద్దని కోత చిక్క అంది.


నూతన సంవత్సర శుభాకాంక్షలు

సిద్ధా ఫార్మసీ

మెయిన్ రోడ్

తెనాలి.

విజయ ఇండస్ట్రీస్

రైల్వేస్టేషన్ రోడ్

తెనాలి.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

శ్రీ కేదారేశ్వర ఇండస్ట్రీస్

ప్రొప్రయిటర్ :

తంచవపల్లి కుటుంబరావు అండ్ సన్సు

మాన్యుఫాక్చరర్సు :

స్టీలు ఫర్నీచరు, ట్రంకులు, ఇనుపచువ్వలు. వగైరా

ఏలూరు రోడ్ :: గుడివాడ

మా అభిమానులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

అన్నపూర్ణ కెమికల్ వర్క్సు
సీతారామాంజనేయ వీధి
తెనాలి.

బాలాజి కెమికల్ వర్క్సు
పెదవడ్లపూడి రోడ్
మంగళగిరి.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

గంగాధర కెమికల్ ఇండస్ట్రీసు
కొలకలూరు

'దేశమేలా నడుస్తున్నది గానీ వదండి' అని కొందరచేత.

సినిమాలో ఫ్యాష్ మిషన్‌తో వెంకట్రావు కళవక్కన చేరాడు. వాళ్ళిద్దరిమధ్య ఎక్కడో యిరుక్కున్నాడు ప్రకాష్. గత్యంతరంలేక కోరమ అరిగా ప్రక్కన కూర్చోవద్దాలని. తక్షణంగా కూర్చోవుంది.

'మీ అన్నయ్య పెళ్ళాన్ని నిమిషం వదలేదు గాబోలు'

'గతప్రేమ' అంది. తినలుకుతూ.

'సంసారం చేసేవాళ్ళకు తెలుస్తుంది గానీ మీకేం తెలుసుంది'

'మీకేదో పాతికసంవత్సరాలసంసార అనుభవం ఉన్నట్లు' అనేసింది.

తెలుగుసినిమా కాకపోవడంతో కథ మంచి పకడ్బందీగా జరుగుతున్నది ఇద్దరు అందగత్తెలు ఇంటర్వెల్ దాకా గొంతుదాకా హీరోన్ని ప్రేమించి తర్వాత అసలు సంగతి తెలుసుకుని ఒకళ్ళకంటే ముందు ఇంకొకళ్ళు త్యాగం చేస్తామని పోటీపడ్డారు. హీరోకేగాదు ఆడియన్సుకి గుక్కతిరగటం లేదు అదిచూచి 'మీరే ఆ పరిస్థితుల్లో ఉంటే ఏం చేసేవాళ్ళు' అన్నా.

'ఆ వెధవని వాయగొట్టి అవతలదాన్ని లాక్కెళ్ళి ఇలాంటి బుద్ధి తక్కువపనులు ఇంకెప్పుడూ చెయ్యొద్దని చెప్పేదాన్ని'

'మీకు ప్రేమలో త్యాగం తెలీదు'

'త్యాగమా గోంగూరా? దేశంలో ఇంకెవరూ లేనట్టు ఏమిటివాళ్ళద్దరికే బాధ'

'మీలాంటివాళ్ళుంటే ఇక సినిమాలకి కథలే దొరకవు.

నవ్వి 'దేశం మహపడిపోతుందిఅంది ఇంతలోనే శుభం వచ్చేసింది. ఆఖర్లో ఏం అయిందో ఎవరికి తలపి మొక్కవాటారో తెలీదు. బయటికివస్తూ ప్రకాష్‌తో కోప తంటున్నది. మీ మూర్తిగారు మహా సెంటిమెంటల్ వాళ్ళద్దరికన్నా ఆ ముసలి హీరోకోసం ఆయనతెగ ఏడ్చేశాడు'

'కర్చీఫ్ ఇయ్యకపోయారా?

'సిగరెట్‌వాసనకి భయపడ్డాగానీ లేక

కోసే వచ్చేశావా' అంది. శశి నన్ను చూసి ఎగతాళిగా నవ్వితే, మిగిలినవాళ్ళూ నవ్వారు. భోజనాలు అయాక సెలవు తీసుకొని వచ్చేశాం.

మర్నాడు నా ఇంటర్వ్యూ. ఉద్యోగం ఇంగ్లీషు లెక్చరర్ పోస్ట్. ఈ దేశంలో నాకు తెలిసిన అవసరంలేనివి వాళ్ళకి అంతకన్నా తెలీవు. ప్రొఫెసర్లు అడిగేసి చూశావా మేం ఎంతగొప్పవాళ్ళమో అన్నట్టు నన్ను చూశారు ఇంటర్వ్యూ చేసినవాళ్ళు. అదీ వాలంక కాలేజీలు ఒకాయన 'ఇండియాలో ఇంగ్లీషు అవసరమా అనవసరమా?' అన్నాడు. ఈ కాలంలో భార్యను వెంటబెట్టుకు వెళ్ళటం భారతీయతా కాదా అన్నట్లు ఏం చెప్తే ఏం గొడవో అని అతి వినయంగా 'అంతమంది నాయకులు నిర్ణయించవలసింది వారికే ఇలాంటి విషయాలు మనకన్నా బాగా తెలుసు' అన్నా. అందులో ఉన్న ఓ ఉత్తరుడొకడు హైదరాబాదు ద్రాక్షలా పొంగిపోయాడు నా మాటకి.

గదికి తిరిగిరాగానే ఇంటికి వచ్చిన టెలిగ్రాం నా కోసం ఎదురు చూస్తోంది. రమ పెళ్ళి నిశ్చయం అయింది వెంటనే బయలుదేరి రమ్మని వార్త. శోభావ్రత వాళ్ళతో ఇంకా ఎన్నో ప్రోగ్రాములు ఉన్న నాకు తీరని ఆశాభంగం అయింది. ఇంట్లో అందరిమీదా మహా కోపం వచ్చింది. అయినా గత్యంతరం లేదు. ఇంటికి పెద్ద కొడుకుని గదా!

అతికష్టంమీద అయిష్టంగా బండెక్కుతున్న నాతో ప్రకాష్ 'హైదరాబాదు వదల్లేక పోతున్నావే'

'నిన్ను వదిలిపెట్టలేక'

'నీ అవస్థ నాకు తెలుసులే' అని నవ్వేశాడు. నేను ఆశ్చర్యపోయాను. దొంగతనం చెయ్యాలనుకోకుండా నాకు తెలీకుండానే నేను దొంగతనానికి సిద్ధమై అంతలో పట్టుబడి పోయినట్టనిపించింది. సిగ్గుపడ్డాను. ఇట్లాంటి దొంగతనం ఎవరైనా వారి జీవితంలో ఒక్కసారైనా చెయ్యకుండా ఉంటారేమో!

బండి బయలుదేరింది.




చెల్లిపెళ్ళి ఘనంగా జరిగింది. ఆ హడావుడిలో అయిదురోజులు ఎలా వెళ్ళిపోయాయో నాకే తెలీదు. ఇంతలో ప్రకాష్ నుంచి ఉత్తరం వచ్చింది. కాస్తారెక్కమెండేషన్ తో నాకు ఉద్యోగం వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి గనుక వెంటనే బయలుదేరి రమ్మని. నాన్నతో చెప్తే అంతకన్నానా అని వెంటనే వెళ్ళమన్నాడు. ఆ రాత్రే బయలుదేరా.

ఎంతో హడావుడిగా వెళ్ళితే అంతా తారుమారు చేశాడు ప్రకాష్. తనకేం తెలీదు పొమ్మన్నాడు. ఉత్తరం మాటేమిటంటే శోభావ్రత అలా రాయించిందట. నాకేం మాట్లాడాలో తెలీలేదు.

పదిగంటలకి తను ఆఫీసుకెళ్తూ వెంకట్రావు అడ్రెస్ ఇచ్చి 'ఒకసారి వెళ్ళిరా' అన్నాడు. భోజనంచేసి బయలుదేరా. విద్యానగరం కాలనీలో వాళ్ళ ఇల్లు. నేను వెళ్ళేసరికి శశికళతో పేకాడుతున్నది శోభ. అకస్మాత్తుగా నన్ను చూడటంతో ఆమె ముఖం వికసించింది.

ఆ రాత్రే మృణాళిని మద్రాసు వెళ్ళిపోయిందట. మధుమతి సికింద్రాబాదులో బావగార్ని కలపడానికి వెళ్ళింది. ప్రకాష్ అప్పుడప్పుడు వచ్చి వెళ్తున్నాడట. కాఫీ తెస్తానంటూ శశికళ లోపలికెళ్ళింది. ఎదురుగా శోభావ్రత ఏమీ ఎరగనిదానిలా కూర్చుని వుంది. నాకు నిజంగా కోపం వచ్చింది. "మీరు చేసిన పనేమిటి?" అన్నాను. గలుక్కున కళ్ళు తిప్పింది ఆమె. 'మీరు మాత్రం?' 'నేనేం చేశా' 'చెప్పాపెట్టకుండా ఊరికి వెళ్ళిపోలేదూ? అందుకే మళ్ళీ పిలిపించా'

ఈసారి నా తల తిరిగిపోయింది. నేనలా వెళ్ళడం పొరబాటేగానీ అందుకు మళ్ళీ పిలిపించుకోలేదు.

'మాస్టారూ, అన్నిరోజులు కలిసి మెలిసితిరిగాం— ఆ మాత్రం చెప్పి వెళ్ళాలని కూడా అనిపించలేదా? ఇదేనా అభిమానం, ఆత్మీయత అంటే? జీవితంలో నన్నెప్పుడూ గుర్తు పెట్టుకుంటానని కోరారే? ఇదేనా గుర్తు పెట్టుకోవడం?'

'అది కాదు....'

'ఇంకేది అవును? అసలు మీ మగాళ్ళు అంతేలెండి. వీపు తిప్పితే వెనకవాళ్ళు గుర్తుండరు—'

'మీకు తెలీనిదేముంది శోభా? అర్జంటుగా పెళ్ళి నిర్ణయం అవడంతో వెళ్ళక తప్పిందికాదు. మీ సంగతి అంతా మా రమతో చెప్తే ఎందుకు తీసుక రాకపోయారు' అంది. అవస్సాంధవం అందులో అతిన. ధైర్యంగా అబద్ధం ఆడేశా.

'ఆహాహా' అని మూతిని తిరిగినంత వరకూ తిప్పి 'అబద్ధాలాడ్డం కూడా ఈ కాలంలో అందరికీ చాతకాదు. ఏదో

కాను ఆఫీసర్లకి తప్ప. ఎందుకో మాటకంమాటలు అనికొంగులో ముఖం దాచేసుకొంది. ఆ మెప్పేంతవానికి విశ్వేర పోయా. అంతటి అభిమానానికి అర్హుణ్ణా అనిపించింది.

'మీకు ఎంతోమంది స్నేహితులు మూలిగారా. అందుకే మేం గుర్తుండం. మనుష్య మనుష్యుల్లో ఎందరో కొత్త వాళ్ళని కలుసుకోగలిగే అదృష్టవంతులు అవ్వడం మీకి. కాని మావి గిరిగీసిన బ్రతుకులు. మీరు వచ్చారుగాని మీరు వెళ్ళిపోయాక రాత్రి నాకు పిచ్చెక్కినట్టుంది. ఆ రోజు అన్నం కూడా తినలేకపోయా. మొన్నరు ప్రకాశ్ నన్ను చూసి 'ఏమిటీ అవతారం కొంపదీసి ఎవర్నైనా ప్రేమిస్తున్నావేమిటి' అన్నారు. ఏం చెప్పాలో నా కంతుపట్టలేదు. నా బాధని ప్రేమగా అభిమానంగా ఆత్మీయతగా ఎలా వివరించి చెప్పాలో నాకే తెలీదు....'

శుభాన్విత మాటున్న ఎత్తులకి ఎదగగలిగే నేను అసలిలాంటి అనుభవాలు నేనెరుగను. అలాంటి ఉన్నత శిఖరాల నుంచి మనుషుల్ని కొలవడం నా వలన అయే పనికాదు. అర్థంగాని బాధలో నిశ్శబ్దంగా వుండిపోయా.

"అన్నిరోజులు మమ్మల్ని నవ్వించి కవ్వించి ఏడిపించి ఏ తెలియని కాలం ఎలా వెళ్ళిపోయిందో గుర్తులేకుండా చేసి చివరికి ఎంత నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయారు" అంది శోభ విషాదంగా

'ఏమీ చెయ్యలేం. ఏ రోజు కయినా విడిపోవాలి వెళ్ళిపోవాలి అని నాకూ తెలుసు. అందుకే ఉన్నన్నిరోజులూ అందరం కలిసి గడపాలనుకొన్నా. ఆఖరి రోజు మాకు మీరిద్దరూ ఇవ్వబోయే వీడ్కోలు దాకా ఏదో విచిత్రంలా ఊహించుకొన్నా..."

'దానిదేముందిలెండి. ఇప్పుడు వచ్చే శామగా. ఇంక మీరిక్కడదాకా రమ్మన్నా వచ్చేస్తా' అన్నాను. నా మాట వినకుండా "మీరు మగవారు మాస్తారూ. కానీ ఈ వంటింటిలో ఎక్కడో నీ బయట పడే అవకాశం ఉండదు అందుకే యీ వివత నాలుగురోజులూ మీరు మాతోగడ

పాలనే స్వార్థంతో సాహసించే నేనే ప్రకాశ్‌తో ఉత్తరం వ్రాయించాను.

"నేను నవ్వి ఇంకెన్ని రోజులు ఉంటారు."

'రెండు మూడురోజులు.'

'అదేం కుదరు. కనీసం పది రోజులయినా ఉండాలి' బాధంగా నవ్వింది. 'ఆ తర్వాత మా ఇంటికి వెళ్ళే పని ఉండదు. వేరుగా మీ ఇంటికి రావాల్సి వస్తుంది. 'అంతకంటేనా' అన్నా

శోభాన్విత భారంగా చూసి, పేలవంగా నవ్వింది. "దూరపు కొండలు నునుపు అట్లాగని మన్నాటివాళ్ళ దూరపు కొండలు కావు ఈ సంగతి చూపించను చాలామంది. అందుబాటులో ఉన్న ప్రేమను ప్రేమ అనుకోని ఎందుకోనే ప్రయత్నమే చెయ్యరు ....దూరం నుంచి చూచి సంతోషించి సంపెట్టుకొంటారు. ....వీళ్ళను చూస్తే చెప్పరాని బాధ అని పిస్తుంది ....

సాయంత్రం ఐదుగంటలకి ప్రకాశ్ వెంకట్రావు కలిసి వచ్చారు. రాత్రి వాళ్ళింట్లో భోజనం చేసి గదికి బయలు దేరాం ఇద్దరం

నేను హైదరాబాద్‌లో ఉంటున్నానని తెలిసి మామయ్య కబురు పంపాడు. మా పిన్నల మమ్మల్ని ఎక్కడ చూసిందోనని భయపడుతూ వెళ్ళా వాళ్ళింటికి. అదృష్ట వశాత్తు అలాంటిదేం జరగలేదు. నన్ను చూడగానే తనగదిలోకి తీసికెళ్ళి తనా వేసిన పెయింటింగ్స్ అన్నీ చూపించింది. బొమ్మకో అడుపెట్టలేని ఆర్తులకూ చిత్రకారులకూ కొత్తవాళ్ళు దొరికితే చాలు ప్రాణాలు తీసేస్తారు.

ఆ మర్నాడు శోభాన్విత వాళ్ళతో గండిపేట వెళ్ళాల్సింది. ఆ ఆహ్వానాన్ని వదులుకొని ఇక్కడ గడపక తప్పలేదు. శిల్పారి కుదా అయ్య వెళ్ళనివ్వలేదు. నాలుగు గంటలకి ప్రకాశ్ మంచి రాస్ వస్తే 'ఇప్పుడే వస్తా'నని గదికి బయలు దేరా.

నేను అక్కడికి వెళ్ళేసరికి ప్రకాశ్ తో ఇద్దరే వున్నారు. అదే ఆమె మా గదిదాకా అంతదూరం ఒంటరిగా రావడం. భాగ్యము పుట్టినరోజుకి పిలిపించడానికి ఇంటి వచ్చిందని తెలుసుకుని వ్యుంటున్నా అదిసి. కాని అలా ప్రత్యేకంగా వస్తుందనుకోలేదు ఫ్రెండ్ దగ్గరికి వెళ్తున్నా


మా అభిమానులందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు

శ్రీ లక్ష్మి జనరల్ స్టోర్సు

ప్రొప్రయిటర్ :

పి. దశరథరామయ్య

మెయిన్ సెంటర్ — గుడివాడ

అధునాతనమైన ఫాన్సీ & బంగిన్సు

కు మా ప్రత్యేకత.

మళ్ళీ ఇంట్లో చెప్పి ఇలా వచ్చేసిందట. 'ఈ సంగతి' మీ వదినకు తెలిస్తే ఏమను కొంటుంది?'

విరిసంగా 'పోనిద్దురూ, ఇంకో నాలుగురోజుల్లో వెళ్ళిపోయేదాన్ని. ఎవరే మనుకొంటే నాకేం.' అని ప్రకాశ్ తో 'మీ ఇంటికొచ్చి ఇంత సేపయిందే. కానీ కాఫీ అయినా ఇప్పించారూ' అంది వెటకారంగా. నేను వెళతానంటే వారించి తనే ఫ్లాస్కు తీసుకొని బయలుదేరాడు ప్రకాశ్.

కాసేపయాక వన్నరోజా చూసి "ఏమంటున్నది మీ నిర్మల?" అంది శోభ.

'మిమ్మల్ని చూడాలంటున్నది'

'మీకు అక్కడ నేను గుర్తువచ్చినట్లు నా గురించి మాట్లాడినట్లు?' అని మళ్ళీ తనే 'అసలు ప్రకాశ్ గారి చూద్దాం అని వచ్చా? తీరా సైపై ఏదీ? అంతా అబద్ధాలు చెప్పారు ఆయన.'

"ఇక్కడే వుందని చెప్పారేమిటి?" అనుకుంది. శోభావ్రీత ఏదో గుర్తు వచ్చినట్లు 'అన్నట్లు నిన్న గండిపేటలో ఏం జరిగిందో తెలుసా' అంది. 'తెలీదు చెప్ప' మన్నా.

'బిరిదాటి పార్కులోకి వెళ్ళాం. అవతలకోటరిగదా అక్కడున్న డేంజర్ బోర్డు దాటి లోపల రాళ్ళ సేపు నిళ్ళ మంచి నీళ్ళు-తాగుదామని వంగి తాగబోయా. అంతే! కాలు జారిపోయింది. కాలికింద నేలలేదు. చేతికి పట్టులేదు. క్షణం సేపు ప్రపంచం తెలీలేదు. గొంతులోకు నీళ్ళల్లో వున్న నన్ను ఎప్పుడు ప్రకాశ్ పైకిలాగాడో తెలీదు. లేకపోతే చావు ఎలావుంటుందో తప్పకుండా తెలిసేది. అంత భయంకరిసంఘటన ఆ సాధారణంగా చెప్పగలిగిన ఆమె మనస్తత్వానికి ఆశ్చర్యం వేసింది

'మీరు ఇలాంటి పనులు ఎందుకు చేస్తారు శోభా? ఏదన్నా జరిగితే....'

అప్రయత్నంగా వచ్చి ప్రకాష్ నా మీద మరోనాలుగు గేయాలారావేవాడు. ఈరెళ్ళ రెండురోజులు బాధపడి మీరు మర్చిపోయేవాళ్ళు మా అఫీసులో ఇంకొకళ్ళకి వుద్యోగంవచ్చేది'

'చాల్లేండి' అన్నాను. విసిగిపోయినట్టు

'అరె? ఏమిటలా ఆడపిల్లలా ఇదయిపోతారు. ఇప్పుడు ఆకవాళ్ళు కూడా జీవితంలో మూవ్ అవటంలేదు. ఎదో సినిమాల్లో తప్ప

'ఇంకెప్పుడూ ఇలా చెయ్యనని మాట ఇయ్యండి. అని చెయ్యి చాచా పిచ్చివాడిలా చూస్తున్న నన్ను చూసి పగలబడి నవ్వుతూ మీ ... తప్పకుండా పోయిన జన్మలో ఏసి బెంగాలీ అయిదో అయి వుండాలి. అంది. నా చేతిలో చెయ్యి వేసి నేనేం పట్టించుకోకుండా కాసేపంగా 'అసలు మీరావని ఎందుకు చేశారు' అన్నా.

'ఏం చేస్తాం చెప్పండి నాగేవోరు ఎగిరే కాలు ఎప్పుడు ఏం చేస్తాయో ఎవరికి తెలుసు?' అని మళ్ళీ "మిమ్మల్ని గూడా అప్పుడప్పుడు ఏదో అని ఏడిపిస్తుంటా మళ్ళీ ఇంటికెళ్ళి బాధపడ్డా తెల్లారి మామూలే ఈ జీవితం ఇంతే ఈ బతుకు ఇలా తెల్లారిపోవల్సిందే. కాని ప్రకాష్ ని జీవితంలో మర్చిపోలేను.'

లోపలకి వస్తున్న ప్రకాష్ ఆమాటలు విన్నాడు అతని సంతోషానికి ఆ క్షణంలో అతని ముఖంలో వెలిగిన గర్వానికి మాటలు చాలవు చెప్పాలంటే.

కాసేపయాక ఆమె వెళ్ళిపోయింది. మేం ఇద్దరం భోజనం చేసి టాంక్ బండ్ సేపు షికారు బయలుదేరాం. దారిలో చిన్నటి విషయాలు ఎన్నో చెప్పాడు శోభావ్రీత పాడిన పాటలు, చెప్పిన కబుర్లు ఆమె నన్నెలా ఏడిపించిందీ నవ్వించిందీ ఇంకా ఇంకా. ఆమె తనతో మాట్లాడిన మాటలు ప్రవర్తన తనను ఎలా ఆమెను కాపాడిందీ చాలా చెప్పాడు.

మొత్తం మీద శోభావ్రీతను గురించి గాఢంగా ఆలోచిస్తున్నట్లు అర్థం అయింది


ఫోన్: ఆఫీసు 73755
రెసిడెన్స్: 73785-ఎ

Grams: STONE WARE
P. B. No 535

పాండురంగా ఇంజనీరింగ్ కంపెనీ

ప్రముఖ శానిటరీ సామాగ్రి, పెయింట్లు, ప్లైవుడ్, ఏ. సి. రేకుల వర్తకులు

ఏజంట్లు, ఇంజనీర్లు, కంట్రాక్టర్లు
ఆర్. సి. సి. స్పిచ్ పైపుల ఉత్పత్తిదారులు.

హెడ్ ఆఫీసు: గాంధీనగర్ — విజయవాడ-3

పత్రికాశంరోడ్, విజయవాడ-2 | బ్రాంచీలు జి. ఎన్. టి. రోడ్డు, ఏలూరు
ఫోన్: 74486 | ఫోన్: 5898

అనుమానంలో దొరలిన ఆకలంతెలు తురుల మాటల్లో స్పష్టంగా కన్పించాయి

'మర్నాడు నీ ప్రోగ్రాం ఏమిటి అని అడిగితే మా పెద్దమ్మ వాళ్ళింటికి వెళ్తానని చెప్పా. ప్రకాష్ ఇలా అన్నారు. ఎల్లుండి పొంత్ధరం మా ఫ్రెండ్స్ తోటకి పిక్నిక్ వెళ్తున్నాం.'

"తోటకి కాదు మా శ్రీ చంద్రుడి దగ్గరకి రమ్మన్నావనుకుంది. నీ కింకా ఆమె సంగతి అర్థం కాలేదు.

"అయితే ఎల్లుండి నేను అక్కడికి వస్తా"

ప్రతిమలాడుతూ ఒద్దూ బాబూ విన్నా మా వెంట వస్తానంటుంది కాబట్టి ఎల్లుండి ఫెవర్ ప్రోగ్రాం; నాకు అంతా అర్థమయిపోయింది 'ఎంగేజ్ అవుతున్నావ్' గా వచ్చిందీ ప్రోగ్రాం. దీన్ని పాడు చెయ్యకురా. ఫ్రెండ్ కోసం ఆ మాత్రం త్యాగం చెయ్యలేవా?'

కాస్త కోపంగా 'ఆమెకి ఈ సంగతి తెలుసా?' అన్నా.

ప్రకాశ్ పకపకా నవ్వి "ఇదే పిల్లా ప్రేమించడమూ ఉద్దేశాలకి ముందు చెప్పటానికి కేవలం అవకాశం. అంతే. దాన్ని వాడుకోడం కల్పించుకోడం మన తెలివిమీద ఉంటుంది" అన్నారు. నేనేం మాట్లాడలేదు.

ఇంటికి వచ్చి పడుకొన్నదాకా మళ్ళీ ఏం మాటలూ సాగలేదు. పక్కమీద పడుకోగానే ప్రపంచాన్ని మర్చిపోయి ప్రకాష్ హాయిగా నిద్రపోగలిగాడు గానీ నాకు నిద్ర పట్టలేదు. కడుపులో పేగులు గుండెలో నరాలు ఎగిరెగిరిపడుతున్నాయి.

శోభాన్విత బలికి సిద్ధం అవుతున్న పశువులా కనిపించింది.........

నిండుగా నిర్మలంగా నిదానంగా ఇంతవరకూ సాగుతూ వస్తున్న ఒక అపూర్వ ప్రవాహంలో పడటానికి ఒక మట్టిపెళ్ళ సిద్ధంగా వుంది ఇది అందులో పడితే, అమ్మో!—

ఇప్పుడు నేనేం చెయ్యాలి? పెళ్ళను అవతలకు కొట్టి పడెయ్యాలా? నీటి ప్రవాహాన్ని ప్రక్కకు మళ్ళించి తీసుకెళ్ళాలా? ఇటు మిత్ర ద్రోహం .... అటు మహాపాతకం!

ఇందులో ఏది చెయ్యాలి? దేన్ని చెయ్యకూడదు?

కానీ ఏది ఏం అయినా నిర్మలమంతా కినిసి అలాగే వంపెయ్యాలి అని మనస్సు పదేపదే ఘోషించింది. కానీ ఎలా? ఎలా? ఎలా?

అసలీవిషయం శోభాన్వితతో ముందుగానే చెప్పడం ఎలా? చెప్పినా అపూర్వ పడి అతిహాతో బాధ పడుతున్నావని అను మాని చనువు తన ప్రాణం కాపాడిన ప్రకాష్‌లాంటివాడ్ని కించపరచ ప్రయత్నిస్తున్నావని పట్టుకొని దులిపెయ్యవచ్చు "మీకిదేం బుద్ధి? ప్రకాష్‌కి మీరు మంచి స్నేహితులేనా?" అనవచ్చు.

రాత్రంతా నిద్రరాక బరువెక్కిన కళ్ళతో తెల్లారి పెద్దమ్మ వాళ్ళ ఇంటికి వెళ్ళి అందరి బంధువులు...ద్యాదే మీద మనస్సు నిలవలేక బాధ పడ్డా.

మధ్యాహ్నం మూడుగంటలకి రాష్ట్రం గదిలో కూర్చుని సిగరెట్ కాల్చుకుంటుండగా వెంకట్రావు ఇంటినుంచి నాకు ఫోన్ వచ్చిందని తెలిసి అదిరిపడ్డా. అర్జంటుగా బయలుదేరి రమ్మని అదురాగా చెప్పి వెంకట్రావు ఫోన్ పెట్టెయ్యగా ఏం జరిగిందోనని భయంభయంగా వాళ్ళింటికి పరుగెత్తా

వెంకట్రావు ఆఫీసులో తన అవసరం అంతా చెప్తూ "నువ్వు ఎలాగయినా ఈ చిన్న సాయం చెయ్యమని ప్రతిమలాడటం చూసిన శోభాన్విత విసుగ్గా "ఏమిటలా ప్రతిమలాడతావ్ ఎవరో పరాయి మనిషిని అడిగినట్టు అడుగుతావేమిటి? వెళ్ళి ముందు టాక్సీ తీసుకరా" అని తొందర పెట్టింది.

మేం ముగ్గురం కోరామచంద్రపురం వెళ్ళే సరికి పక్కింటివాళ్ళు మునలామెను చూస్తున్నారు. ఆమెకు తీవ్రం అయి రాత్రిమంచి బాధపడుతున్నదట డాక్టరును తీసుకొచ్చి ఇంజక్షన్ ఇప్పించేసరికి కాస్త స్థిమితపడుకొంది.

గంట సేపు అయ్యాక కాస్త తేరుకున్నామె కూతుర్ని తిరిగి వెళ్ళొద్దని గోల చేసింది.

కాసేపు నన్ను చూసి "అయితే రేపు మధ్యాహ్నం మా తమ్ముడు రాగానే అక్కడికి వస్తానని చెప్పండి" అని శోభాన్వితతో రాత్రికి చెయ్యాల్సిన వంట గురించి చెప్పింది.

దీపాలు పెట్టేవేళగా టాక్సీ మళ్ళీ బయలుదేరింది. టాక్సీ చాలా నిదానంగా వెడుతున్నట్టు నా కెందుకో అనిపించింది.

మా సంభాషణ చివరికి ఎందుకి దిగి ఎలా సాగి ఆమె జీవితం చెప్పించిందో గుర్తులేదు గానీ పట్నందగ్గర శోభాన్విత తన కుటుంబ విషయాలు అన్నీ చెప్పేసింది.

శోభాన్విత అక్కగారు నాలుగు సంవత్సరాల క్రితం ఎవరితోనో లేచిపోయిందట. దాంతో పెళ్ళి కావాల్సిన ఇంకో ముగ్గురు ఆడపిల్లలు ఉన్న ఆ ఇంటి మీద ఇక నిరే పేరుకు పడాల్సిన అవసరం లేకపోయింది అదీమారంగా ఎక్కడికో వెళ్ళినా పోలేదు. ఏకాంత దగ్గరోని అతడితో కాపురం పెట్టింది ఇంక శోభాన్విత ఇంటి చుట్టుపక్కల వాళ్ళకేమిటి ఆ వూరంతకీ కావలసినంత కాలక్షేపం దొరికింది


సంపాదనలేని తండ్రి, చదువులు పూర్తిగాని చెల్లెళ్ళు, పదేళ్ళు నిండీనిండని కడసారివాడూ తమ్ముడు ఉన్నాడు. ఇంటికి శోభాన్విత సంపాదించే రెండువందలు ఆధారం. ఇంక ఆ దరిద్రపు సంసా


Tel: 'శివశక్తి' ఫోన్ నెం 29

షా గులాబ్‌చంద్
సుమేర్‌మల్ అండ్
కంపెనీ

జ్యూయలర్సు అండ్
ఫైనాన్షియర్సు

గుడివాడ — కృష్ణాజిల్లా




రంలో ఆదరణ బదులు ఓదార్పు ఆప్యాయతస్థానంలో ఈసడింపులా రగులుకొని పెంచేస్తాయి? తండ్రి నిముగుడం తల్లి కన్నీళ్ళు. ఆ ఇంటిసూర్యోదయ సూర్యాస్తమయాలు. అడుగడుగునా ఆ కుటుంబాన్ని ఎత్తిపొడిచే లోపులే ఆ ఇంటికి గారి వెలుతురు. ఒక్కమాటలో శోభాన్విత జీవితం శోభావంతం!

ఆ మునలితండ్రికి శోభపెళ్ళిచెయ్యాల నేలా అది ఒకవైపు ఆరాటం అయితే మరోవేపు ఆమెకు పెళ్ళి అయితే ఆ మర్నాడే తమ బ్రతుకులు ఏం అవాలి అనిసంశయం. శోభాన్వితలో ఇన్ని సమస్యలు.

'—అయినా నేను ఏడవను. ఏడవడం మానేశాను. ఏనాడో. ఎందుకంటే ఎప్పుడూ ఏడ్చే బ్రతుకుల్ని చూసి ఎవరుగాని ఎంతోకాలం సానుభూతిపడరు. అదే నవ్వుతుంటే అయితే ఎక్కడికో పారిపోయి ఏడ్చేదాన్ని.

ఈ ప్రపంచంలో మనిషికి దేముడు ఇచ్చే శాపాలన్నీ భరించడానికి పుట్టిన వ్యక్తిలా కనిపించింది శోభాన్విత నాకు. వారంరోజులుగా నేను చూసిన ఆమెకి, ఈమెకి ఎక్కడా పోలికలు అందలేదు

పయసుపిల్ల కట్టిన పండగనాటికొత్త చీరలా, అప్పుడే ప్రేమలో దిగించిన వర్ణచిత్రంలా, దేవుడికళ్యాణానికి సాగేపూలరథంలా, కనిపించే ఆమెలో ఇప్పుడా అగాధాలు. ఆరణ్యాలు. ఆవేదనలూ, అంతస్సంఘర్షణలూ ఉన్నాయా? అంత చిన్న గుండెలో అంత సుందరరూపంలో ఎలా ఇవన్నీ ఇముడ్చుకొని గలుగుతున్నది?

టాక్సీలకి సినిమా టిక్కెట్లకి కాఫీ హోటళ్ళబిల్లులకి మాతో పోటాపడేదే లించే... రోజుకో చీరలో కనిపించే... గంటకో నవ్వుతో మాటకో విసురుతో యీ మధ్య మెరుపుతీగెలా మసలిన శోభాన్వితఅర్థ ప్రతిభా? ఈ మధ్యతరగతి జీవితాలు ఎడారిన్నాపుడెండలో సముద్రపు ఒడ్డు లాంటివి. దూరంగా చూస్తే మెరుస్తుంది దగ్గరికెళ్ళి అడుగుపెడితే కాలుతుంది.

ఏదో ఆలోచిస్తున్న నన్ను చూసి శోభాన్విత "ఈ బాధలన్నీ మర్చిపోడానికే ఇలా నవ్వుతూ, ఏదో వాగేస్తూ గడిపేస్తూ కాలం గడిపే ప్రయత్నం చేస్తున్నా. ఎందుకంటే నాకు ఏదన్నా నేనేవరో గుర్తు వస్తే భయం వేస్తుంది. ఏ రైలు కిందో పడి చావాలనిపిస్తుంది. కానీ చావడానికి ఇప్పుడే లేదు. మా పెద్దచెల్లి సంపాదనపరురాలు అయేదాకా ఇలా బ్రతకక తప్పదు."

చీకట్లో అస్పష్టంగా కనిపిస్తున్న నా ముఖంలో భావాలు అర్థంకాక "ఏం మాస్తారూ నా గొడవ అంతా వింటుంటే మీకూ రోతవేస్తున్నదికదూ! మావాళ్ళకి ఎంతోగొప్ప ఉద్యోగం మాకో అంతస్తు పెద్ద ఇల్లూ అంటివన్నీ ఊహించుకొన్న మీకు 'ఇంతదరిద్రపు మొహమా ఇది!' అనిపిస్తున్నది గదూ? వెగటువేస్తున్నది గదూ?

"లేదు శోభా! అలాంటిదేం లేదు"

"మీరు నాకు ఓ సాయంచేస్తారా?"

"చెప్పండి"

"దయచేసి ఈ సంగతులు ఎవర్తో అనకు. ఎందుకంటే సంగతిచీర సవ్వే మంటున్న మరోటగౌరవింతలేనిలోకం ఇది, పైగా ఇలాంటి స్వంత విషయాలు పదిమందికి చెప్పకొని పల్చబడిపోవడమే మిగులుందిగాని ఇంకేంలేదు. కాని మీ కెందుకో చెప్పేశా. అర్థంలేనిపిచ్చిపనులు అంటారేమో" అని "మిరునన్నుకొంత కాలం జ్ఞాపకం పెట్టుకోవాలనే స్వార్థం కూడా నా చేతచెప్పించి ఉండవచ్చు" అంది.

"కేవలంజ్ఞాపకం పెట్టుకోడం పాపు భూతి చూపడంకాదు." అనినా నిర్ణయం చెప్పా. 'వ్యర్థప్రయత్నం' అంది. నేను వినలేదు. కోటి పాపభూతుల గుండెలు జారికన్నా వచ్చెడుసాయం గొప్పదని నా ఉద్దేశ్యం. నా వాదంగురించి ఆమె ఏ మాటాచెప్పకుండానే ట్యాక్సీవాళ్ళ ఇంటి ముందుఆగింది. టాక్సీకివేనే డబ్బులిచ్చి వచ్చేశా. కానీ ఆమె నా మాటమరపూర్తిగా నమ్మిందని నాకు తెలుసు.

మర్నాడు మధ్యాహ్నం భోజనాలు చేసుందగా 'ఇవ్వాళ్ళ హైదరాబాదులో మకాంవేశావ్ ఏమిటి విశేషం?' అంది నిర్మలఅర్థం ధ్వనించేలా, కానీ నేనేం గమనించనట్లుమున్నారు ఇంటికి వెళ్తున్నానని చెప్పా.

ప్రకాశం ఇల్లుచేరేసరికి దీపాలుపెట్టే కారు. ఒక్కడే ఉన్నాడు. మధ్యాహ్నం వాళ్ళిద్దరూ మామిడితోటకు వెళ్ళడం నేను చూసిందో అని భయంభయంగా ఉంది ఏం ఉంటే ఇప్పుడే వెంటనే ఊరికి వెళ్ళిపోవాలని ఆలోచన. కానీనేను వెళ్ళేసరికి నా కోసమే ఎదురుచూస్తూ కనిపించాడు. ఏమిటివిశేషాలు అనిఅడిగా.

'కోటాన్వికను పెళ్ళాడబోతున్నావట గదా" తలుపు వేస్తున్న నా గొంతులో గుటక పడలేదు. నన్నుచాలా కోపంగా హేళనగా చూస్తూ "ఏం మూర్తి నన్నింత నీచు గాడు ఎలా అనుకున్నావ్? స్నేహితుడికే ద్రోహం చేసేంత నీచుణ్ని హీనుణ్ని అనుకున్నావా?" ప్రకాష్ మాటలకి నా తల తిరిగిపోయింది. నేను ఒకటి అను కుంటే ఇలా జరుగుతుందనుకోలేదు.


"సమయానికి కోటచెప్పింది గానట్టి గాని లేకపోతే స్నేహితుడికి ద్రోహం చేసినవేరంతో జీవితాంతం కుమిలిపోయే వాణ్ణిగదా! తిరిగి చేసిన నేరానికి మువ్వ నన్నుఎలా ఎంత హీనంగా....

-కోటిలే ప్రకాశ్ ఇప్పుడయినా తెలిసింది గదా?"

"ఈ సంగతి నాకు ముందుగా ఎందుకు చెప్పలేదు?" సమాధానం నాకు దొరకలేదు అయినా ప్రకాశ్ కోటాన్విక ఎవరిభార్య అవసిగాక నీ కోరిక మంది దంటావా?"

ప్రకాశ్ పగలబడినవ్వి "అలా అను కొంటే ప్రపంచం సాగదు మూర్తి మనిషి మనవారికీ కాకపోయాక దాన్ని ఏం


ప్రతాప్ హల్లర్లు
4½ అడుగుల వ్యాసంకల లైమ్ మోర్టార్ మిక్సర్లు




ట్రేడ్ మార్కు రిజిస్టరు నెం. 186658

కాస్ట్ ఐరన్, ఎల్లాయ్ కాస్టింగులు, ప్రతాప్ రైస్ హల్లర్లు నెం. 2, 4, 7 స్పేర్లు, హల్లర్లు, పోతపోసిన ఇనుప పుల్లీలు, అన్ని సైజులలోను శాస్త్రీయపద్ధతులలో నాణ్యమైన సామగ్రిలో ఉత్పత్తి చేయగలరు స్పెషలిస్టులు. ఇవి మాచే అప్రూవు చేయబడిన డీలర్సు అందరివద్ద లభించును.

ఆఫీసు : వర్కుషాపు
రామవరప్పాడు
ఫోన్ : 78434
టెలిగ్రాం : పొంద్రి
షో రూమ్ : ఫోన్ : 74324

ప్రతాప్ ఇండస్ట్రీస్
ఇంజనీర్లు, కంట్రాక్టర్లు
ఎనికేపాడు : విజయవాడ-8

చేసినా తగ్గలేదు. మనుష్యులకి గట్టిగా స్వార్థం లేకపోతే ఎప్పుడూ పని కట్టుకోరు." అన్నారు. ఆతని మనస్తత్వం నా కర్థం కాలేదు.

ఏం అయినా నా మనసు శాంతించింది. ఆదినుంచీ నా మనసుకో గండం తోసింది. మొత్తం మీద ప్రవాహాన్ని మళ్ళించలేకుండా మట్టి పెళ్ళ అందులో పడకుండా అంతా సక్రమంగా జరిగిపోయింది.

మట్టిపెళ్ళ తడిసినా అది ఎగిరిపడలేదు ప్రవాహం దాన్ని ఒరుసుకొన్నా అది మలినం కాలేదు. నిర్మల మందాకినిని నిర్మలంగా పారిపోయింది. శోభాన్విత శోభాన్వితంగానే వెళ్ళిపోతున్నది

ఆ రాత్రే ఆమె ప్రయాణం. ఇల్లు ఖాళీచేసుకొని సీదుమనసు పొంగే ఆనందంతో ఇద్దరం ఆమెకు ఉద్యోగం అయ్యిందనికి స్టేషన్‌కి వెళ్ళాం మా ఇద్దర్నీ చూసి పకపక నవ్విన శోభాన్విత "మరి నేనేం ఇయ్యను?"

"మీ జ్ఞాపకాలు" అన్నాడు ప్రకాశ్

"కాదు. మీ పిల్లల [illegible] గుర్తు ఇయ్యాలి" అంది. ఇద్దరం నవ్వేశాం.


బండి బయలుదేరుతుండగా అనుభూతుల తడికళ్ళను తడిచేస్తున్నా ఆప్యాయంగా నవ్వి ఇద్దరికీ నమస్కరించింది శోభాన్విత బండి బయలుదేరింది.

ఆ తర్వాత నేను ఇంటికివచ్చేశా ఎంత ప్రయత్నించినా హైదరాబాదు ఉద్యోగం చివరికి రానేలేదు ఇంక ఆరునెలలు ఉద్యోగాన్వేషణలో ఎన్నో ఊళ్ళు తిరగాల్సివచ్చింది ఆఖరికి నేను బొంబాయిలో ఉద్యోగం సంపాదించి కాస్త తేరుకొనే లోగా నాకు తెలీకుండానే శోభాన్వితమహా ప్రస్థానం చేసేసింది అప్పుడే ప్రకాశ్ ఈ ఉత్తరం రాశాడు. కానీఅప్పటికే అంతా చెయ్యదాటిపోవడంతో ఆ పవిత్రమూర్తి కోసం మనసారా ఓ కన్నీటిబొట్టు కార్చడం తప్ప ఏం చెయ్యలేకపోయా"

• • •

దూరంగా ఆకాశంనుంచి ఏదో నక్షత్రం రాలింది. ఎన్నాళ్ళుగానో మనసులో ఉండి బయటపడ్డ గాథలా ఎక్కడినుంచో తిన్నగ దూసుకొచ్చి తారాజువ్వ అందమైన జీవితంలా అరక్షణం వెలిగి ఆరిపోయింది.

"లక్ష్మీ! ఈ రోజు నా జీవితంలో ప్రకాశ్ చెయ్యలేని దారుణం [illegible] శోభాన్వితతో ఇలా చెప్పాల్సి వచ్చింది. అంతకన్నా ఏంలేదు. ఎందుకే నా కొక కోరిక ఉండి అన్నాను. నేను ఉద్యోగంలో చేరి స్థిరపడ్డాక ఆమెకో మంచి సంబంధం చూసి పెళ్ళిచెయ్యాలి అనుకొన్నా. కానీ ఈ దారుణంతో ఆ కోరిక మిగిలిపోయింది అన్నాను బాధగా, శోభాన్విత స్మృతితో బాధపడ్డాను నేను పడక కుర్చీలోకి వాలాడు.




లక్ష్మి నా దగ్గరికివచ్చి నుదుటిమీద పట్టినచెమటను తుడుస్తూ "బాధపడకండి కానిమీరు ఆమె వివాహంగూడా ఎలాగో ఆమెకు చేస్తే బాగుండేది"

"ఇంతేలక్ష్మీ! కొన్నిజీవితాలకి మన మేం చెయ్యలేం." అనిమళ్ళీ "ఆసలీ సంగతంతా నీకెప్పుడో చెప్పాలను కొన్నా. కానీవీలుపడలేదు. ఆ విషాద జీవితాన్ని ఆ అంధకార బంధుర జీవితాన్ని ఈ పండగనాడు చెప్పాల్సివస్తుందనుకో లేదు.

లక్ష్మిగూడా ఎంతో బాధగా "సంగతులు తేమండి మళ్ళీ పోయి కానీ జీవితాలు తిరిగివస్తాయా!" అంది కిందనుంచి బాబుకి పిలుపువినిపించి లక్ష్మి నన్ను ఆప్యాయంగాలేపి తీసుకెళ్ళింది.

• • •

పక్కనపడుకొని ప్రశాంతంగా నిద్ర పోతున్న లక్ష్మి మొహం చూడగానే 'ఈమెకిద్రోహం చేశానా? వంచించానా?' అనిపించింది.

శోభాన్విత ఆత్మహత్య చేసుకోలేదు. శోభాన్విత ఇంకాబ్రతికేఉంది. ఒకనాటికన్నా ఎన్నోరెట్లు ఆనందంతో బ్రతుకుతున్నది ఇంకాచెప్పాలంటే ఈ తిరుపతిలోనే కాపురం చేస్తున్నది.

ఈ సారి లక్ష్మితోన వచ్చేటప్పుడు అనుకొన్నా. లక్ష్మిని శోభాన్విత దగ్గరికి తీసుకొని వెళ్ళి పరిచయంచేద్దాం అని ఎంతో [illegible] ప్రకాశ్ రాసి ఉత్తరం లక్ష్మిచేతిలో [illegible] అంతా తలక్రిందులయి

ఆ ఉత్తరంలో కొన్ని దినాలుగా ఎన్నో ఆలోచనలుచేసి ఆలోచించలేక పోయిన లక్ష్మిలాంటి ఏ ఆడదీ శోభాన్విత వంటి అపురూప సౌందర్యవతిని సహించలేదు ఒకనాడు తనభర్తతో అంత చనువుగా ప్రవర్తించినామె ఇంకా ఏమేం చేసిందోనని లోలోపల కుములిపోతుంది పండు దొరికినప్పుడల్లా దీని మీదో పెట్టి సాధిస్తుంది. ఎప్పుడు నేనుమాత్రం విసుక్కొన్నా కసురుకొన్నా "అవునులెండి శోభాన్విత ఉండగా మా కీ ప్రియురాలు. ఇంక నేనెందుకు?" అనేస్తుంది. అది టాకూ ఆడదానిమనసూ ఎంత అందంగా ఉంటాయో అంత తొందరగా చిరిగి పోయేవి వాటికి మళ్ళీ అతుకులేయ ఒక్కొసారిగాలి చాలు చిరిగిపోవడానికి.

కానీనిజంగా శోభాన్విత మళ్ళీ బ్రతకడమనేది ఇప్పటికి సృష్టిలో అర్థంకాని వింతల్లో ఒకటి.

ఆ వేళ మద్రాసునుంచి బొంబాయి

వెళ్తున్నా. సరిగ్గా రేణిగుంట స్టేషన్లో నా కోసమే ఎదురుచూస్తున్నట్లు శోభాన్వీత కనిపించింది. ఇంటిపరిస్థితులన్నీ వివరించి ఇంక తను బ్రతకలేక నా దగ్గరికి వచ్చానంది. అప్పటికే నా పెళ్ళి లక్ష్మితో అయిపోవడంతో సూర్యానికి అన్నిసంగతులు చెప్పా.

సూర్యం ఆదర్శాలలోనే కాదు ఆచరణలోనూ ఆదర్శ సూర్యుడు. కాబట్టే నా మాటదక్కింది. ఇద్దరికి పెద్దకష్టంలేకుండా వివాహం జరిగిపోయింది.

నాలుగేళ్ళుగా విశ్వకళ్యాణుడి నగరంలో బ్రతుకుల్ని వరంలా అనుభవిస్తున్నారిద్దరూ.

ఈసారెలాగయినా శోభకి, లక్ష్మికి పరిచయంచేసి జీవితంలో మిగిలిన ఒకే ఒకకోరిక తీర్చుకొందామనుకొన్నా. కానీ భాగ్యం లేకపోయింది.

శోభాన్వీతను చూసిన ఏ ఆడదయినా లోలోపల కుమిలిపోక తప్పదు. కళాఖండాల్ని ఎక్కడో లోయల్లో, గుహల్లో ఇంకా ఊహాలోకాల్లో తప్ప జీవితంలో చాలామంది ఎదురుగా పెట్టుకొని అనుభవించలేరు.

అందుచే శోభాన్వీతను శాశ్వతంగా చంపేశా— లక్ష్మి దృష్టిలో.

ఇద్దరుపిల్లలతో మనస్సు నిండా ప్రేమించేభర్తతో కళకళలాడుతూ కాపురం చేసుకొంటున్న శోభాన్వీతను మహా ఘోరంగా, నిర్దాక్షిణ్యంగా చంపేశా. మా భవిష్యత్ సంసార జీవితంలో ఎలాంటి సుడిగాలులు, అడివానలు లేకుండా ఉండటానికి— చంపేశా॥

నాకు సంతృప్తిగా ఉంది. శోభాన్వీత వంటి ఒకపవిత్రమూర్తి లక్ష్మి మనస్సులో గానీ, మాటల్లోగానీ ఎప్పుడూ అవాంఛనీయ పాత్ర అవదు.

చీకట్లో దూరంగా కొండలమీద మెరుస్తున్న దీపాలవరస ఏ లోకంనుంచో దిగివస్తున్న అప్సరసల శరీరాల్లా మిల మిలల్లా ఉన్నాయి. గానంచేసే ఆ అప్సరసల గజ్జెల సరసరాలా ఉంది. కొండమీద దివ్వె విశ్వాంతరం అనంత కరుణామయపుచూపుల ధారలా ఉంది

ఆ వెలుగులో ఏదోగానం ఏదో ఆశీర్వాదం అంతర్గతంగా సాగిపోతున్నట్లుంది॥

ఆ వెలుగు మనస్సులో ఆరని శోభాన్వీత జ్ఞాపకాల దీపాల కాంతిలా ఉంది॥

ఆ వెలుగుఆరని దీపపు అమరత్వంలా, అలౌకికత్వంలా ఉంది॥

---


గ్రామ్స్: రాండకార్స్

ఫోన్సు: ఆఫీసు : 78868 / ఫ్యాక్టరీ :786-889 / రెసిడెన్సు: 74032

శ్రీ విజయదుర్గా

స్టెయిన్‌లెస్ స్టీల్ వర్క్సు

అరుణోదయ బ్రాండ్

★ స్టెయిన్‌లెస్ స్టీల్ వేర్ మాన్యుఫాక్చరర్సు, హోల్ సేల్ అండ్ రిటైల్ మర్చంట్సు. ★

M. V. శ్రీరామమూర్తి, M. V. రాధాకృష్ణమూర్తి & కో

ఫ్యాక్టరీ : పి-13 ఇండస్ట్రియల్ ఎస్టేట్, విజయవాడ-7

షోరూమ్ : అయిరన్ సెంటర్,

శివాలయం వీధి. విజయవాడ-1